ప్రకాశం జిల్లా తేది: 10.08.2022.

17 కేసుల్లో నిందితులుగా ఉన్న పగటి పూట ఇళ్ళల్లో చోరికి పాల్పడుతున్న అంతర జిల్లా దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ప్రకాశం జిల్లా పోలీసులు

నిందితులను అరెస్ట్ చేయటం చేసి చోరీ సొత్తు రికవరీ చేసిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు

స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 30,72,000/-

కురిచేడు పోలీసు స్టేషన్ 1)Cr.No. 53/2022 U/S 454 - 380 I.P.C. 2)Cr.No. 67/2022 U/S 454 - 380 I.P.C.

ముద్దాయిల పేర్లు వారి వివరాలు:- 1. గుడిపాటి వీరంజి తండ్రి గంగయ్య, 28 సంవత్సరములు , యాదవ కులం, పెద్ద కంచర్ల గ్రామం, వినుకొండ మండలం, 2. గోపు శ్రీనివాస రావు తండ్రి సుబ్బయ్య, వయస్సు 48 సం..రాలు, కులం కమ్మ, చిన్న కంచర్ల గ్రామం శావల్యపురం మండలం, పల్నాడు జిల్లా.

వినుకొండ మండలము పల్నాడు జిల్లా పెద్ద కంచర్ల గ్రామానికి చెందిన గుడిపాటి వీరంజి చాలా కాలము నుండి దొంగతనములు చేయుటకు అలవాటు పడి, ఆంధ్ర రాష్ట్రంలోని ప్రకాశం, చిలకలూరిపేట మరియు బొల్లాపల్లి మండలం లో పైన తెలిపిన ముద్దాయి అయిన గుడిపాటి వీరంజి పగటి పూట తిరిగి ఎక్కువ గా ఇంటి యజమానులు ఇంటికి తాళం వేసి, తాళాలని పక్కనే గుట్లలో గాని ప్రక్క పెట్టడం గాని, బీరువా తాళలను బీరువా ల పైన దిండు ల క్రింద పెట్టడం గమనించి దొంగతనములకు పాల్పడుతూ, దొంగలించిన బంగారు వస్తువులను 2వ ముద్దాయి అయినా గోపు శ్రీనివాస రావు కు అమ్మమని ఇచ్చి అతను అమ్ముటకు సహకరించినారు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) S V శ్రీధర్ రావు, దర్శి డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి ఆధ్వర్యంలో త్రిపురాంతకం సీఐ M. రాంబాబు గారు మరియు కురిచేడు SI అయిన P. శివ నాగరాజు లు కలసి ముమ్మర దర్యాప్తు చేసి నిందితులను తేది: 9.8.2022 సాయంత్రం 7.30గంటలసమయంలో వెంగాయపాలెం గ్రామ చెక్ పోస్ట్ కురిచేడు మండలం వద్ద అరెస్ట్ చేసినారు.

పై ఇద్దరు చేసిన నేరముల వివరములు:

1. Mundlamuru PS:1). Cr.No.27/2022,2) Cr.No. 94/2022 U/s 454,380 IPC,

2. Epuru PS:1). Cr.Nos.21/2022, 2). 29/2022,3). 38/2022,4). 45/2022,5). 79/2022 U/s 454,380 IPC,

3. Inavolu PS:1) Cr.Nos.19/2022,2). 21/2022 U/s 454,380 IPC,

4. Donakonda PS:1). Cr.No.41/2022 U/s 454,380 IPC,

5. Vinukonda Town PS:1) Cr.No.95/2022 U/s 454,380 IPC,

*6. Ballikurava PS:1). Cr.No.52/2022 U/s 454,380 IPC, 2). Cr.No.66/2022 U/s 379 IPC,*

*7. Kurichedu PS:1). Cr.Nos.53/2022,2). 67/2022 U/s 454.380 IPC*

*8. Chilakaluripeta PS:1). Cr.No.98/2022 U/s 454,380 IPC*

*9. Bollapalli PS:1). Cr.No.87/2022 U/s 454,380 IPC*

నిందితుల నుండి పై నేరములకు సంబంధించి చోరీ సొమ్ము సుమారు *640* గ్రాముల బంగారు నగలు, ఒక *HF DELUX BLACK COLOR MOTOR CYCLE AP 39 MN 2037* లను స్వాధిన పరుచుకోవడం జరిగినది. చోరీ సొత్తు విలువ సుమారు రూ. *30, 72, 000/-*

ప్రజలు వేరే ఊళ్లకు వెళ్లే సందర్భంలో వారి బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతోపాటే తీసుకెళ్లాలని, ఇంట్లోని విలువైన బంగారు నగలు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని ఎస్పీ గారు సూచించారు.

ఇళ్లల్లో దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడుతున్నామని, జిల్లాలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా పోలీసు నిఘా ఉంచేందుకు అవసరమైన ఐ.పి. బేస్డ్ కెమెరాలు అందుబాటులో ఉంచామని, కావున లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం *(LHMS )* యాప్ ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో రిజిష్టర్ కావడం, రిక్వెస్ట్ పోలీస్ వాచ్ పంపడం తదితర విషయాల్లో ఏవైనా సందేహాల నివృత్తి కోసం స్థానిక పోలీస్ స్టేషన్ లో మరియు జిల్లా కంట్రోల్ రూమ్ *9121102266* నంబర్ కు ఫోన్ లేదా వ్యాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని జిల్లా ప్రజలకు ఎస్పీ గారు తెలియజేసారు.

వీధుల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ *100* ద్వారా తెలపాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే దొంగతనాలు జరుగకుండా నివారించవచ్చని ఎస్పీ గారు పేర్కొన్నారు.

పై నేరములు చేసిన ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన త్రిపురాంతకం సీఐ *M.* రాంబాబు గారిని, కురిచేడు *SI P.* శివ నాగరాజు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను మరియు క్యాష్ రివార్డ్ ను అందచేసినారు.


RAKASAM




PRAKASAM
POLICE


PRAKASAM
POLICE